తేదీ: 15/12/2017

**భారతీయ రిజర్వ్ బ్యాంకు, సిండికేట్ బ్యాంకు పై నగదు జరిమానా విధించింది**

చెక్ పర్చేజ్/డిస్కౌంట్, బిల్ డిస్కౌంటింగ్ మరియు మీ కస్టమర్ ను తెలుసుకోండి (KYC)/ యాంటీ-మనీ లాండరింగ్ (AML) నిబంధనల పై, భారతీయ రిజర్వ్ బ్యాంకు (ఆర్.బి.ఐ) ఇచ్చిన ఆదేశాలు /మార్గదర్శకాలను పాటించనందుకు, ఆర్.బి.ఐ, డిసెంబరు 12, 2017 న, సిండికేట్ బ్యాంక్ పై ₹ 50 మిలియన్ నగదు జరిమానా విధించింది. బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టం, 1949 లోని సెక్షన్ 46 (4) (i) తో సెక్షన్ 47A (1) (సి) లోని నిబంధనల క్రింద భారతీయ రిజర్వ్ బ్యాంకు కు ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ, అట్టి ఆదేశాలు/మార్గదర్శకాలు పాటించడములో బ్యాంకు విఫలమైనందున, ఈ జరిమానా విధించబడింది.

ఈ చర్య నియంత్రణ సమ్మతి లో లోపాల ఆధారంగా తీసుకోవడం జరిగిందేకాని, బ్యాంకు మరియు వినియోగదారుల యొక్క ఏదేని లావాదేవీ లేదా ఒప్పందం యొక్క చెల్లుబాటు పై ప్రభావం చూపడానికి కాదు.

**నేపథ్యం**

నివేదించిన మోసానికి సంబంధించి బ్యాంకు యొక్క కొన్ని శాఖలలో ఆర్.బి.ఐ, అట్టి శాఖల దస్తావేజులను పరిశీలించింది. అట్టి దస్తావేజుల పరిశీలన/పరీక్ష తరువాత, ఆర్.బి.ఐ జారీ చేసిన ఆదేశాలు/మార్గదర్శకాలు పాటించడంలో బ్యాంకు విఫలమైనందున, జరిమానా ఎందుకు విధించకూడదు అని బ్యాంకుకు నోటీసు జారీ చేయడం జరిగింది.

బ్యాంకు ఇచ్చిన లిఖిత సమాధానం, వ్యక్తిగత విచారణలో మౌఖిక నివేదనలను పరిగణించిన అనంతరం, ఆర్.బి.ఐ ఆదేశాలు/మార్గదర్శకాలు పాటించడంలో బ్యాంకు విఫలమైనదన్న ఆరోపణలు వాస్తవమని నమ్ముతూ, జరిమానా విధించాలని నిర్ధారణకు రావడం జరిగింది.

**అనిరుద్ధ డి. జాధవ్**

అసిస్టెంట్ మేనేజర్

**పత్రికా ప్రకటన: 2017-2018/1650**